# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 13.02.2025

24 క్యారెట్లు 87,674.00 | కిలో వెండి 1,05,457.00 | 34 ℃ | సంపుటి:3 | సంచిక:114

www.vishalabharati.com




# ఎండ మంట

## సుర్రుమంటున్న సూర్యుడు

- రాష్ట్రంలో దంచికొడుతున్న ఎండలు
- ఫిబ్రవరిలోనే 40 డిగ్రీలకు చేరువలోకి
- వచ్చే వారం రోజులు జాగ్రత్త.. వాతావరణ శాఖ హెచ్చరిక
- రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో భానుడి ప్రతాపం మొదలైంది. వేసవి ప్రారంభానికి ముందే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఉదయం 78 గంటలకే ఎండలు దంచికొడుతున్నాయి. మధ్యాహ్నం సమయాల్లో అయితే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చాలా ప్రాంతాల్లో 35 డిగ్రీలకు పైగానే

..మిగతా 2 లో

# 'స్థానికం'.. ఇప్పట్లో లేనట్టే!

రాష్ట్రంలో 'స్థానిక' ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు. వారంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చేస్తుందని, బీసీ రిజర్వేషన్లు ఖరారు కావడమే తరువాయి అన్నంతగా నెలకొన్న ఉత్కంఠ ఒక్కసారిగా చల్లారిపోయింది. రాష్ట్రంలో మరో విడత కులగణన సర్వే నిర్వహణకు సర్కారు నిర్ణయించడం, బీసీలకు 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని భావించడమే దీనికి కారణం. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో, పార్లమెంటులో బిల్లు ఆమోదానికి సమయం పట్టే అవకాశం ఉందని, దీనితో మే లేదా జూన్ నాటికి 'స్థానిక'ఎన్నికలు జరగవచ్చని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.



### మరో విడత కులగణన సర్వేకు సర్కారు నిర్ణయం

- బీసీలకు 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటన
- అసెంబ్లీలో, పార్లమెంటులో ఈ బిల్లుకు సమయం పట్టే చాన్స్
- అప్పటివరకు ఎన్నికలు జరిగే అవకాశం లేనట్టే
- మే లేదా జూన్‌లో ఒకేసారి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు
- సీఎం రేవంత్ ఆధ్వర్యంలో 'స్థానిక' ఎన్నికలపై చర్చ
- తమిళనాడు తరహాలో ఇక్కడ రిజర్వేషన్లు పెంచాలి
- కేంద్రాన్ని కోరనున్న రాష్ట్ర ప్రభుత్వం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదించి పార్లమెంట్‌కు పంపడం, అక్కడ ఆమోదం పొందడానికి సమయం పట్టే అవకాశం ఉండటంతో.. రాష్ట్రంలో రిజర్వేషన్లు ఖరారు కాక స్థానిక ఎన్నికలు మరికొన్ని నెలలు వాయిదా పడవచ్చని రాజకీయ వర్గాల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. పంచాయతీరాజ్, మున్సిపాలిటీల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందని, మే లేదా జూన్‌లో ఈ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

**వడివడిగా అడుగులు వేసినా..**

బీసీ డెడికేటెడ్ కమిషన్ వేగంగా అధ్యయనం పూర్తి చేసి సర్కారుకు నివేదిక అందజేయడం, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఏకసభ్య కమిషన్

..మిగతా 2 లో

# 3 ఎకరాల లోపు వారికి.. రైతు భరోసా డబ్బులు జమ


- 9,54,422 మంది రైతుల ఖాతాల్లో రూ.1230.98 కోట్లు
- మూడు విడతల్లో 44,82,265 మంది రైతులకు మేలు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం నిధుల పంపిణీ ప్రక్రియ సాగుతోంది. నేడు మూడు ఎకరాల విస్తీర్ణం వరకు సాగులో ఉన్న వ్యవసాయ పంట భూములు సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా

..మిగతా 2 లో



# రేషన్‌కార్డు దరఖాస్తుల్లో గందరగోళం

- మీ సేవ కేంద్రాల వద్ద జనం బారులు
- రశీదులు పౌరసరఫరాల శాఖ ఆఫీసులో ఇవ్వాలని ప్రచారం
- విమర్శలు రావడంతో రశీదు అక్కర్లేదని అధికారుల వివరణ
- రంగంలోకి దళారులు..
- ఒక్కో దరఖాస్తుకు రూ.1000 నుంచి రూ.2000 వేలు వసూలు

2 లో

# కేజీ చికెన్ రూ.100



- భారీగా పడిపోయిన ధరలు
- ప్రజలను వణికిస్తున్న బర్డ్ ఫ్లూ
- హోటల్స్‌లో మటన్ బిర్యానీకి డిమాండ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో చికెన్ ధరలు భారీగా పడిపోతున్నాయి. తాజాగా ఒక కేజీ చికెన్ ధర 100 రూపాయలకు పడిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. నిజానికి బర్డ్ ఫ్లూ ఇంకా పూర్తి స్థాయిలో వ్యాపించలేదు. అయినప్పటికీ జనం భయంతో చికెన్ తినడం మానేశారు. ఫలితంగా మొన్నటి వరకు చికెన్ కిలో ధర 300 రూపాయల వరకు పలికింది అలాంటిది ఇప్పుడు ఏకంగా 100 రూపాయలకు పడిపోయింది ముఖ్యంగా చికెన్ సేల్స్ కూడా దాదాపు 50 శాతం మీద పడిపోయినట్లు పౌల్ట్రీ యజమానులు తెలుపుతున్నారు సాధారణంగా రోజుకు ఆరు లక్షల

..మిగతా 2 లో

# మరోసారి కులగణన



### ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు నిర్వహణ

- గతంలో సర్వేలో పాల్గొనని వారి వివరాల నమోదు
- కులగణన సర్వేలో పాల్గొనని వారు వివరాలివ్వాలి
- రాష్ట్ర జనాభా లెక్కల్లో వచ్చేలా చూసుకోవాలి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేబినెట్ తీర్మానం
- అనంతరం శాసనసభలో ఆమోదించి కేంద్రానికి
- పార్లమెంట్ ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో మళ్లీ కులగణన సర్వే మొదలుకానుంది. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు అధికారులు వివరాలు సేకరించనున్నారు. గతంలో నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరోసారి అవకాశం కల్పిస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 3.1 శాతం మంది ఇదివరకు జరిపిన సర్వేలో పాల్గొనలేదని,

..మిగతా 3 లో

# టీమ్ఇండియా ఆల్‌రౌండ్ షో..

- ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్
- శతకంతో దుమ్మురేపిన గిల్
- సమిష్టిగా రాణించిన బౌలర్లు

2 లో






# ఉచితాలు వద్దు!

- అన్నీ ఫ్రీగా ఇస్తే ఎవ్వరూ పనిచేయట్లేదు
- ప్రజలను పరాన్నజీవులుగా మారుస్తున్నారు
- వారిని అభివృద్ధిలో భాగస్వాములను చేయాలి
- ఉచితాలపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు
- తదుపరి విచారణ 6 వారాలకు వాయిదా

2 లో



# మినీ మేడారం జాతర షురూ..

- వన దేవతల దర్శనానికి భారీగా తరలివస్తున్న భక్తులు
- ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్కారు చర్యలు
- గ్రామంలోకి దుష్ట శక్తులు రాకుండా పూజలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో ఆదివాసీ సంప్రదాయాల నడుమ వన దేవతల జాతర ప్రారంభమైంది. అమ్మవార్లను గద్దెల మీదకు తీసుకురావడం మినహా మిగతా అన్ని కార్యక్రమాలు మహా జాతర మాదిరిగానే జరగనుండగా, ఈ నెల 15వ తేదీ వరకు ఈ మేడారం మినీ జాతర

..మిగతా 3 లో



తెలంగాణ సెక్రటేరియట్‌లో

# ఊడిపడ్డ భవనం పెచ్చులు

- పార్కింగ్‌లో ఉన్న కారు ధ్వంసం
- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ ఉద్యోగులు
- నిర్మాణ లోపాలున్నాయా..? అంటూ చర్చ

2 లో

# మాఘ పౌర్ణమి సందర్భంగా మహా కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

- 73 లక్షల మంది పవిత్ర స్నానాలు
- హెలికాప్టర్లతో పూలవర్షం



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మాఘ పూర్ణిమ సందర్భంగా ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళా భక్తజన సంద్రమైంది. లక్షలాదిగా తరలివస్తున్న భక్తులతో త్రివేణీ సంగమంలో

..మిగతా 3 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
13.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# 3 ఎకరాల లోపు వారికి.. రైతు భరోసా డబ్బులు జమ

తరువాయి భాగం నిధులు జమ చేశారు. 9,54,422 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 1230.98 కోట్ల రూపాయలు జమ అవుతున్నాయి. అంతే కాకుండా 2 ఎకరాలలోపు విస్తీర్ణం రికార్డ్స్ అప్డేట్ చేసిన మరో 56,898 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 38.34 కోట్ల రూపాయలు కూడా జమ చేస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీంతో మూడు విడతల్లో కలిపి ఇప్పటికీ 44,82,265 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 58 లక్షల 13 వేల ఎకరాలకు 3487.82 కోట్ల రూపాయల నిధులు విడుదలయ్యాయి. మొదటి విడతలో ఎకరా విస్తీర్ణం వరకు 17.03 లక్షల మంది రైతులకు 9.29 లక్షల సాగు భూమికి 557.54 కోట్ల రూపాయలు జమ అయ్యాయని తెలిపారు. రెండో విడతలో 13.23 లక్షల మంది రైతులకు 18.19 లక్షల ఎకరాలకు 1091.95 కోట్ల రూపాయలు, మూడో విడతలో 10.13 లక్షల మంది రైతులకు 21.12 లక్షల ఎకరాలకు 1269.32 కోట్ల రూపాయలు జమ అయ్యాయని చెప్పారు. రైతులు ఈ మొత్తం రైతులు, వ్యవసాయ పెట్టుబడి పెట్టుబడుల అవసరాల కోసం వినియోగించుకోవాలని, మిగతా రైతులకు కూడా త్వరలోనే జమ చేస్తామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గత జనవరి 26వ తేదీన మండలంలో ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి పైలట్ ప్రాజెక్టు కింద రైతు భరోసా పథకం నిధుల జమ ప్రారంభించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 3 విడతల్లో 3 ఎకరాల వరకు ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగిందని మంత్రి అన్నారు.

# 'స్థానికం'.. ఇప్పట్లో లేనట్టే!

తరువాయి భాగం

నివేదిక అందడం, కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ అంశాలపై అసెంబ్లీలో చర్చ వంటి పరిణామాలు వేగంగా జరిగిపోయాయి. అదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఈనెల 15వ తేదీలోగా వస్తుందని కొందరు మంత్రులు బహిరంగంగా ప్రకటించారు. ఎన్నికలకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలు కసరత్తు చేపట్టాయి. సిబ్బందికి శిక్షణ, జిల్లా కలెక్టర్లకు ఓరియంటేషన్ కార్యక్రమాలు కూడా పూర్తి చేశారు. వారంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి.. ఈ నెలాఖరు లేదా మార్చి మొదటి వారంలోగా మండల, జిల్లా పరిషత్, ఆ తర్వాత వారం రోజుల వ్యవధి ఇచ్చి పంచాయతీ ఎన్నికలు నిర్వహించవచ్చని ప్రచారం జరిగింది. బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల బ్యాలెట్ పేపర్లపై 'నోటా' గుర్తు చేర్పు అంశంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం కూడా జరిగింది.

**ఎన్నికలపై నేతల భిన్నాభిప్రాయాలు..**

స్థానిక సంస్థలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలా, వద్దా అన్న అంశంపై బుధవారం సీఎం ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగిందని తెలిసింది. తక్షణమే ఎన్నికలకు వెళ్లాలని కొందరు మంత్రులు ప్రతిపాదించగా.. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు తదితరులు రిజర్వేషన్లపై బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారని తెలిసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై చట్టబద్ధత కల్పించే దిశగా ముందుకెళ్లాలని వారు స్పష్టం చేశారని సమాచారం. స్థానిక సంస్థలకే కాకుండా విద్య, ఉద్యోగపరంగా కూడా బీసీలకు తగిన రిజర్వేషన్లను కల్పించాలని వారు అభిప్రాయపడ్డారని తెలిసింది. మరోవైపు వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుంటే కేంద్రం నుంచి అందాల్సిన నిధులు రావని.. వీలైనంత త్వరగా నిర్వహించాలని కొందరు మంత్రులు సూచించారని సమాచారం. అయితే ఈ అంశం చాలా సున్నితమైనదని.. బీసీల రిజర్వేషన్లు కీలకమని, ఈ విషయంలో విధుల కంటే కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధత ముఖ్యమని సీఎం రేవంత్‌తోపాటు మరికొందరు అభిప్రాయపడ్డారని తెలిసింది. ఈ క్రమంలో బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని, అసెంబ్లీలో బిల్లును ఆమోదించి, తమిళనాడు తరహాలో తొమ్మిదో షెడ్యూల్‌లో ఈ అంశాన్ని పొందుపరచాలని కేంద్రాన్ని కోరాలని నిర్ణయించారని సమాచారం.

# రేషన్‌కార్డు దరఖాస్తుల్లో గందరగోళం

- మీ సేవ కేంద్రాల వద్ద జనం బారులు
- రశీదులు పౌరసరఫరాల శాఖ ఆఫీసులో ఇవ్వాలని ప్రచారం
- విమర్శలు రావడంతో రశీదు అక్కర్లేదని అధికారుల వివరణ
- రంగంలోకి దళారులు..
- ఒక్కో దరఖాస్తుకు రూ.1000 నుంచి రూ.2000 వేలు వసూలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై పౌరసరఫరాల శాఖ కీలక ప్రకటన చేసింది. జనవరి 26వ తేదీన రేవంత్ రెడ్డి సర్కార్ ఈ కొత్త రేషన్ కార్డు జారీ ప్రక్రియను మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. అయితే.. అంతకుముందు.. ప్రజాపాలనలో పెట్టుకున్న దరఖాస్తుల ఆధారంగా గ్రామాల్లో అధికారులు సర్వే చేసి అర్హుల జాబితాను సిద్ధం చేసి గ్రామ సభల్లో ప్రకటించగా.. లిస్ట్‌లో తమ పేర్లు రాలేదంటూ చాలా మంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో.. మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది ప్రభుత్వం. అది కూడా దగ్గరలో ఉన్న మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లోనే అప్లై చేసుకునే ఛాన్స్ కల్పించింది. ఈ క్రమంలో.. ప్రజల్లో కాస్త అయోమయం నెలకొంది.

ప్రభుత్వ ప్రకటనతో ప్రజలంతా మీసేవా కేంద్రాలకు క్యూ కట్టారు. ఈ క్రమంలో.. దరఖాస్తు చేసుకున్న తర్వాత.. మీసేవా కేంద్రాల్లో ఇచ్చే రసీదు విషయంలో ప్రజల్లో గందరగోళం నెలకొంది. మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్నా సరే.. ఆ రసీదును అధికారులను ఇవ్వాలని అప్పుడే దరఖాస్తు ప్రక్రియ పూర్తయినట్టని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతుండటంతో.. ఈ వార్తలపై పౌరసరఫరాల శాఖ స్పందించింది. ఈ మేరకు కీలక ప్రకటన చేసింది.

దరఖాస్తు రసీదును ఎక్కడా ఇవ్వాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది. అయితే.. మీ సేవలో దరఖాస్తు చేసినప్పుడు ఇచ్చే రసీదును మాత్రం భద్రపరుచుకోవాలని ప్రజలకు సూచించింది. రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని.. మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ నిరంతరం ఉంటుందని స్పష్టం చేసింది. రేషన్ కార్డు కోసం దరఖాస్తులకు నిర్దేశిత గడువు ఏమీ లేదని ప్రజలు తొందర పడాల్సిన అవసరం లేదని పేర్కొంది. కులగణన, ప్రజాపాలన, ప్రజావాణిలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ అప్లై చేయాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ తెలిపింది.

అయితే.. మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ అక్కడ ఇచ్చే రశీదును పౌరసరఫరాల శాఖ కార్యాలయం లేదా తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలంటూ కొందరు చెప్తుండటంతో.. ప్రజలు రశీదులు పట్టుకుని సివిల్ సప్లయ్ కార్యాలయాలకు పరుగులు పెడుతున్నారు. ఈ క్రమంలో.. అధికారులు క్లారిటీ ఇచ్చారు.

**దరఖాస్తుదారుల వద్ద దోపిడీ..**

అయితే మీ సేవలో అప్లికేషన్లు రశీదుల గందరగోళం నేపథ్యంలో రేషన్ కార్డుల దరఖాస్తుల కోసం మీ సేవా కేంద్రాలు సామాన్య ప్రజల నుంచి అందినకాడికి దోచేస్తున్నట్లు తెలుస్తోంది. చాలా మంది ప్రజలు రేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలను పొందలేకపోతున్నారు. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మీ సేవా కేంద్రాల వద్దకు చేరుకుంటున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా మీ సేవా కేంద్రాల వద్ద జనం బారులు తీరారు. అయితే, రేషన్‌కార్డుల దరఖాస్తు కోసం రూ.50కు బదులు దాదాపు రూ.1000 నుంచి రూ.2000 వేలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# కేజీ చికెన్ రూ.100

తరువాయి భాగం

కేజీల చికెన్ అమ్ముడైయదని ఇప్పుడు మూడు లక్షల కేజీలు కూడా అమలు కావట్లేదని పౌల్ట్రీ వ్యాపారులు వాపోతున్నారు. నిజానికి ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా, తూర్పుగోదావరి జిల్లా, కృష్ణా జిల్లాల్లో మాత్రమే ఈ బర్డ్ ఫ్లూ పెద్ద ఎత్తున వ్యాపిస్తుంది అక్కడ సుమారు పది లక్షల కోళ్లు మృత్యువాత పడ్డట్టు సమాచారం అందుతోంది. ముఖ్యంగా కోళ్లకు ఇన్ ఫ్లూయెంజా లక్షణాలు ఉన్నట్లయితే వాటిని వేరు చేయడంతో పాటు శాఖ అధికారులు అదేవిధంగా వెటర్నరీ డాక్టర్లను సంప్రదించాలని అధికారులు చెబుతున్నారు మరోవైపు తెలంగాణలోని కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో సైతం బర్డ్ ఫ్లూ మరణాలు కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తెలంగాణ సమీపంలో ఉన్నటువంటి మహారాష్ట్ర లో సైతం బర్డ్ ఫ్లూ మరణాలు తీవ్రంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ నుంచి చికెన్ కోడిగుడ్లు తెలంగాణ లోకి రాకుండా ఇప్పటికే 24 చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు.

నిజానికి తెలంగాణ పశుసంవర్ధక శాఖ చికెన్ తినొద్దు అంటూ సర్కులర్ జారీ చేసిందని ఒక సర్కులర్ ను సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదని పశుసంవర్ధక శాఖ క్లారిటీ ఇచ్చింది. ముఖ్యంగా అందులో వరుడు ఫ్లూ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మాత్రమే పేర్కొన్నామని అవి కోళ్ల పెంపకం దారులను ఉద్దేశించిన ఉత్తర్వులని పేర్కొన్నారు. నిజానికి బర్డ్ ఫ్లూ తెలుగు రాష్ట్రాలకు కొత్తేమీ కాదు గతంలో కూడా పలుమార్లు వచ్చింది. అయితే కోడిగుడ్లను చికెన్ ఉత్పత్తులను తినేముందు బాగా వేడి చేసుకొని తినాలని నిపుణులు చెబుతున్నారు ముఖ్యంగా కోడిగుడ్లను పచ్చిగా ఎట్టి పరిస్థితులను తినకూడదని వేడి నీటిలో బాగా ఉడకబెట్టిన తర్వాతనే తినాలని డాక్టర్లు సూచిస్తున్నారు. అలాగే చికెన్ ను సైతం బాగా వేయించి తింటే ప్రమాదం లేదని నిపుణులు సూచిస్తున్నారు.

ఇదిలా ఉంటే హైదరాబాద్‌లో హోటల్స్ లో చికెన్ బిర్యానీ బదులుగా మటన్ బిర్యానీ తినేందుకే జనం ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు సండే పూట కూడా చికెన్ బదులుగా మటన్ తినేందుక జనం ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారని మటన్ తో పాటు ఫిష్ కూడా తినేందుకు జనం ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఉచితాలు వద్దు..!

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ఉచితాల పేరుతో ఎన్నికల హామీలు ఇవ్వడంపై సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉచితాలు ఇవ్వడం ద్వారా ప్రజలను పరాన్నజీవులుగా మారుస్తున్నారని ఆక్షేపించింది. పట్టణ ప్రాంతాల్లోని నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణలో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. ఎన్నికలకు ముందు ఉచిత హామీలను ప్రకటించడాన్ని అత్యున్నత ధర్మాసనం తప్పుపట్టింది. ఉచిత రేషన్, ఉచితంగా నగదు ఇస్తున్నందున ప్రజలు పని చేయడానికి ఇష్టపడడం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఉచితాలతో ఏ పనీ చేయకుండానే భోజనం, డబ్బు సంపాదిస్తున్నారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పేదల పట్ల శ్రద్ధ చూపడాన్ని సమర్థిస్తున్నప్పటికీ ఈ పథకాల ద్వారా లబ్ధిదారులను సమాజంలో ప్రధాన స్రవంతిలో కలపకుండా పరాన్నజీవులుగా మారుస్తున్నామని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. అలాంటి వారికి పని కల్పించినపుడే దేశాభివృద్ధికి దోహదపడతారని వ్యాఖ్యానించింది.

దేశంలో పని దొరికితే చేయడానికి ఇష్టపడకుండా ఉండేవారు చాలా తక్కువ అని పిటిషనర్ తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వ్యాఖ్యానించారు. దీనిని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించింది. మీరు నాణేనికి ఒకవైపే చూస్తున్నారని జస్టిస్ గవాయ్ అసహనం వ్యక్తం చేశారు. తాను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినట్టు చెప్పిన ఆయన ఉచిత పథకాల కారణంగా మహారాష్ట్రలో పొలం పనులకు కూలీలు దొరకడం లేదని గుర్తుచేశారు. ధర్మాసనం అహసనం వ్యక్తం చేసిన క్రమంలో పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం కేంద్రం కృషి చేస్తోందని, పట్టణ ప్రాంత పేదలకు ఇళ్లు కట్టించేందుకు యత్నిస్తోందని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఇందుకు స్పందించిన ధర్మాసనం పట్టణాల్లో పేదరిక నిర్మూలనకు ఎంత సమయం పడుతుందో కేంద్రం నుంచి తెలుసుకుని చెప్పాలని అటార్నీ జనరల్‌ను ఆదేశించింది. ఇళ్లు లేని పేదల వివరాలను తమకు సమర్పించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.



# ఎండ మంట

తరువాయి భాగం

ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కాగా, రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటుగా.. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే వారం రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు.

హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్‌కు, ఇతర జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో తీవ్రమైన వేడి ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేయటం ఖాయమని అంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 24 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా నమోదవుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ హైదరాబాద్) అంచనా వేసింది. బుధవారం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 35 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయి

రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 38 డిగ్రీల నుండి 40 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. హైదరాబాద్ నగరంలో 36 డిగ్రీల సెల్సియస్ నుండి 38 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని అంటున్నారు. ఫిబ్రవరి 19 లేదా 20 వరకు కనీసం వారం రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఉంటాయన్నారు. కాగా, ఫిబ్రవరిలోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే ఇక రాబోయే రోజుల్లో పరిస్థితి దారుణంగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పెరుగుతున్న ఎండ తీవ్రతకు తగ్గట్లుగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. ప్రస్తుతం రాత్రి చలి, మధ్యాహ్నం ఎండతో చాలా మంది జ్వరం, జలుబులతో ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడిస్తున్నారు. అందుకోసం శరీరంలో నీటి శాతం పెంచే తాజా పండ్లను అధికంగా తీసుకోవాలని సూచించారు. నూనెతో చేసిన వేపుళ్లు, హోటల్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని.. మజ్జిగ, కొబ్బరి నీరు, రాగి జావ తాగితే మంచిదని చెబుతున్నారు.

**రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్**

రాష్ట్రంలో వాతావరణం మారడంతో విద్యుత్ వినియోగంలోనూ గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వేసవి కాలం ప్రారంభం కాకముందే ఏకంగా ఫిబ్రవరి నుంచి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో విద్యుత్ డిమాండ్ పైపైకి దూసుకువెళుతోంది. ఈ నెల 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 15,804 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదైంది. గతేడాది మార్చిలో దాదాపు ఇదే స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. కానీ ప్రస్తుతం ఫిబ్రవరి నెలలోనే రికార్డు బ్రేక్ అయ్యింది. రాష్ట్రంలో విద్యుత్తు కనెక్షన్లు ఏటా లక్షల సంఖ్యలో పెరుగుతున్నాయి. వినియోగదారుల సంఖ్య కూడా అంతే మొత్తంలో పెరుగుతోంది. ఎలాంటి కోతలు పెట్టకుండా 24 గంటలు కరెంటు సరఫరా చేస్తున్నా, ట్రిప్పింగ్‌లు మాత్రం వినియోగదారులను కొంత ఇబ్బంది కలిగిస్తున్నాయి. ప్రస్తుతం పగటిపూట 35 డిగ్రీల సాధారణ ఉష్ణోగ్రతలు ఉండగా రాత్రి 21 డిగ్రీలుగా నమోదవుతున్నాయి. ఇది సాధారణంకంటే 2 డిగ్రీలు అధికంగా ఉంది. ఉక్కపోత కారణంగా ఇళ్లలో ఫ్యాన్లు, ఏసీల వాడకంతో కరెంటు వినియోగం అంతకంతకూ పెరుగుతోంది.

# తెలంగాణ సెక్రటేరియట్‌లో ఊడిపడ్డ భవనం పెచ్చులు

- పార్కింగ్‌లో ఉన్న కారు ధ్వంసం
- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ ఉద్యోగులు
- నిర్మాణ లోపాలున్నాయా..? అంటూ చర్చ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ సచివాలయ నిర్మాణంలో లోపాలు కలకలం రేపుతున్నాయి. పీవోపీ పార్టిషన్ స్వల్పంగా కూలింది. పెచ్చులు ఊడిపడ్డాయి. సీఎం ఛాంబర్ అంతస్తులో పెచ్చులు ఒక్కసారిగా ఊడిపడి.. రామగుండం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కారుపై పడ్డాయి. కారులో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పెచ్చులు ఊడిపడడంతో ఉద్యోగులు ఆందోళన చెందారు. పీఓపీ పెచ్చులు ఊడి పడటంతో అధికారులు, భద్రతా సిబ్బంది అప్రమత్తం అయ్యారు. ఇటీవలే కొత్తగా నిర్మించిన తెలంగాణ సచివాలయం పీఓపీ కూలడం చర్చనీయాంశంగా మారింది. సచివాలయ నిర్మాణ లోపాలపై చర్చ జరుగుతోంది.

**స్పందించిన సచివాలయ నిర్మాణ సంస్థ**

సెక్రటేరియట్ పెచ్చులు ఊడిన ఘటనపై షాపూర్‌జీ పల్లోంజీ నిర్మాణ సంస్థ స్పందించింది. రెగ్యులర్ డిపార్ట్‌మెంట్ పనుల్లో భాగంగా కేబుల్, లైటింగ్ కోసం పనులు చేపట్టినట్లు పేర్కొంది. నిర్మాణం ప్రాబ్లం కాదని.. అది కాంక్రీట్ వర్క్ కాదని తెలిపింది. స్ట్రక్చర్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని.. ఊడి పడింది జీఆర్‌సీ ఫ్రేం. ఇటీవల లైటింగ్ కోసం, కొత్త కేబుల్స్ కోసం జీఆర్ఎసీ డ్రిల్ చేస్తున్నారు.. దీంతో జీఆర్‌సీ డ్యామేజ్ అవుతుంది. స్ట్రక్చర్ నిర్మాణం పూర్తయి రెండేళ్లు అవుతోంది. ఎలాంటి నాణ్యత లోపం లేదు. మేము ఘటనపై రివ్యూ చేస్తున్నామని ఆ సంస్థ వెల్లడించింది.

# టీమ్‌ఇండియా ఆల్‌రౌండ్ షో..

- ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్
- శతకంతో దుమ్మురేపిన గిల్
- సమిష్టిగా రాణించిన బౌలర్లు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో టీమ్‌ఇండియా 142 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 30తో క్లీన్‌స్వీప్ చేసింది. తొలుత భారత్ 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్ (112; 102 బంతులలో 14 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ సాధించాడు. భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లాండ్‌కు శుభారంభం దక్కినా తర్వాత చతికిల పడింది. ఆ జట్టు 34.2 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌటైంది. టామ్ బాంటన్ (38), అట్కిన్సన్ (38; 19 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్లు. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (23), బెన్ డకెట్ (34) పరుగులు చేశారు. జో రూట్ (24), హ్యారీ బ్రూక్ (19), బట్లర్ (6), లివింగ్‌స్టన్ (9) కూడా తక్కువ స్కోరుకే వెనుదిరిగారు. చివర్లో అట్కిన్సన్ పోరాటంతో ఇంగ్లాండ్ స్కోరు 200 దాటింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు పడగొట్టగా.. వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్‌కు తలో వికెట్ దక్కింది. భారత బ్యాటర్లలో శ్రేయస్ అయ్యర్ (78; 64 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు), విరాట్ కోహ్లీ (52; 55 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), రోహిత్ శర్మ (1), కేఎల్ రాహుల్ (40; 29 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), హార్దిక్ పాండ్య (17; 9 బంతుల్లో 2 సిక్స్‌లు), వాషింగ్టన్ సుందర్ (14), అక్షర్ పటేల్ (13), హర్షిత్ రాణా (13) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్ 4, మార్క్‌వుడ్ 2, సకిబ్, అట్కిన్సన్, జో రూట్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

**ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా గిల్**

ఈ సిరీస్‌లో అదరగొట్టిన శుభ్‌మన్ గిల్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. గిల్ తొలి వన్డేలో 87, రెండో వన్డేలో 60 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. ఇక, మూడో వన్డేలో సెంచరీ చేయడంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు గిల్.

## మినీ మేడారం జాతర షురూ..

మొదటిపేజీ తరువాయి: కొనసాగనుంది. ఈ మేరకు బుధవారం ఉదయం సమ్మక్క, సారలమ్మ పూజారులు ఆదివాసీ గిరిజన సంప్రదాయం ప్రకారం ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను అలంకరించి, పూజలు నిర్వహించారు. అంతకుముందు సమ్మక్క పూజా మందిరాన్ని అలుకు పూత చేసి రంగురంగుల ముగ్గులతో సుందరంగా తీర్చిదిద్దారు.అమ్మవార్లకు చీరలు, పసుపు, కుంకుమలతో సారె సమర్పించారు. బొడ్రాయితో పాటు గ్రామ దేవతలకు పూజలు చేసి జాతరను ప్రారంభించారు. అనంతరం భక్తులను అనుమతించడంతో గద్దెల వద్ద సందడి మొదలైంది. ఇదిలాఉంటే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు చేయగా.. ఉమ్మడి వరంగల్ లోని వివిధ డిపోల నుంచి ఆర్టీసీ 200 బస్సు సర్వీసులు నడిపిస్తోంది. మేడారం మినీ జాతర సందర్భంగా సమ్మక్క ఆలయంలో పూజారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కన్నేపల్లిలోని సారలమ్మ ఆలయంతోపాటు కొండాయిలోని గోవిందరాజులు, పూనుగొండ్ల లో పగిడిద్ద రాజు ఆలయంలో కూడా పూజలు చేశారు. కాగా వన దేవతల దర్శనానికి వచ్చిన భక్తులతో మేడారంలో సందడి నెలకొంది. శివ సత్తుల పూనకాలతో మేడారం సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణం పులకించిపోయింది. పెద్ద జాతరకు రాని వాళ్లు తమ మొక్కులు చెల్లించడం కోసం ఈ జాతరకు వచ్చేస్తారు.





## ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూడాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూరు, విశాలభారతి: రాబోయే వేసవికాలంలో తొర్రూరు మున్సిపాలిటీ ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు పట్టణంలోని హరిపిరాల రోడ్డులో ఉన్న మంచినీటి బావి, తొర్రూరు పెద్ద చెరువు వద్ద ఉన్న మంచినీటి బావులను సందర్శించి తాగునీటి వనరుల స్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొర్రూర్ మున్సిపాలిటీ ప్రాంత ప్రజలు వేసవికాలంలో తాగునీటి కొరతకు గురికాకూడదనే లక్ష్యంతో ముందుగా చర్యలు తీసుకుంటున్నామని నీటి వనరుల సంరక్షణ మెరుగైన నిర్వహణ సరైన సరాపర కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అవసరమైతే మరిన్ని తాగునీటి వనరులను అభివృద్ధి చేయాలని నీటి సరాఫరాను సమర్థవంతంగా నిర్వహించాలని,వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా, నీటి నిల్వ తగ్గకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యుడు నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పులిగిల్ల ఐలయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ మంత్రి

దేవరుప్పల, విశాలభారతి: అప్పిరెడ్డి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పులిగిల్ల సుధాకర్ తండ్రి ఐలయ్య మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి భౌతిక దేహానికి పూలమాల వేసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్,ప్రధాన కార్యదర్శి చింత రవి,ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు,నాయకులు వంగ అర్జున్,తదితర నాయకులు, కార్యకర్తలున్నారు.



బుధవారం నాడు మాడ్గుల మండలం లోని అందుగుల, బ్రాహ్మణపల్లి, ఇర్విన్, మాడ్గుల, కొలకులపల్లి గ్రామాలలో పాలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు,డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ సిదిని రాంరెడ్డి, మాడ్గుల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జెల్ల రమేష్ గౌడ్, మాడ్గుల మండలం యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాబా,మాడ్గుల మాజీ సర్పంచ్ కట్ల యాదయ్య తదితరులు.

## విశ్వహిందూ కార్యకర్తలపై క్రిస్టియన్ పాస్టర్లు కంప్లైంట్

పినపాక, విశాలభారతి: రాజ్యంగం ఏ మతాన్ని అయిన వ్యాప్తి చేసుకునే హక్కును మాత్రమే ఇచ్చింది, వేరొక వ్యక్తిని తన మతంలోకి మార్పించే హక్కును కాదు.. పినపాక మండలం అమరారం గ్రామంలో క్రైస్తవ మత ప్రచారణ చేస్తుండగా విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు అడ్డుకున్నారు. పేరు, కులము, కులధృవీకరణ పత్రాలు అన్ని హిందువులవి పెట్టుకోని మేము క్రిస్టియన్ లము అని తిరుగుతున్నారు అని విశ్వహిందూ పరిషత్ కార్యయకర్తలు ప్రశ్నించడం జరిగింది. ఒకవేళ ఇతరుల విశ్వాసాలను కూడా తమ విశ్వాసాల మాదిరే ఆమోదించినట్లయితే మత విశ్వాసాన్ని ప్రచారం చేసుకోవాల్సిన అవసరమేమిటి అని విశ్వహిందూ పరిషత్ అడిగితే వారిపై తగువుకి దిగడం జరిగింది అని అన్నారు. వారిపై ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు అని చెప్పడం జరిగింది. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజకుమార్ ఇరువురి సంఘాలను పిలిచి సామరస్యంతో ఇరువురిని మందలించి ప్రచారాలను చేసుకునేటప్పుడు పై అధికారుల పర్మిషన్ తీసుకొని ప్రచారం చేసుకోవాలి మీ సొంత నిర్ణయములు తీసుకోరాదు అని వారు అన్నారు. అలా చేసినచో మీ సంఘాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజ్ కుమార్ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కమిటీ లక్ష్మణ్, బాబ్జి, రామకృష్ణ, శ్రీరామ్, రామారావు పాల్గొన్నారు.







## రెండేళ్లలో ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తి

- నల్లగొండను బంగారు కొండగా మారుస్తా
- మాట తప్పను.. ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తాం
- బ్రాహ్మణ వెల్లంల ద్వారా 10 రోజుల్లో 40వేల ఎకరాలకు నీరు
- కృష్ణమ్మను వేణుగోపాల స్వామి చెంతకు చేరుస్తాం
- త్వరలో చెరువుగట్టు ఆలయ అభివృద్ధి పనులు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- వారిజాల వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు



విశాలభారతి, స్టేట్ బ్యూరో: రానున్న రెండేళ్లలో ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తి చేస్తామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. నల్గొండను బంగారు కొండగా మారుస్తామన్నారు. ప్రతీ ఎకరాకు నీళ్లు ఇస్తామన్నారు. ప్రతీ ఇంటికి త్రాగు కచ్చితంగా ఇస్తామని మనసులోని మాట బయటపెట్టారు. బ్రహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా రాబోయే పది రోజుల్లో దాదాపు 40 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని, మే నాటికి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 70 శాతం పూర్తయిన ఎస్.ఎల్.బీ.సీ సొరంగం పనులను, పదేళ్లు పాలించిన కేసీఆర్ సర్కార్ పక్కన పెట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అమెరికాకు వెళ్లి బోరింగ్ స్పేర్ పార్ట్స్ తెప్పించడం జరుగుతుందన్నారు మంత్రి. నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలంగోపలాయిపల్లి శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. తిరు కళ్యాణంలో పాల్గొని స్వయంగా స్వామివారి పల్లకి మోశారాయన. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆలయానికి కూతవేటు దూరంలో బ్రహ్మణ వెల్లంల ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో మరింత అద్భుతంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఆనాడు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్.ఎల్.బీ.సీ సొరంగాన్ని మంజూరీ చేయించామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో సొరంగం పనులు పూర్తి చేస్తామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి కృష్ణమ్మను వేణుగోపాలస్వామి చెంతకు చేరుస్తామని తెలియజేశారు. తెలంగాణపై వేణుగోపాల స్వామివారి ఆశీస్సులతో పాడి పంటలు, సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకోవడం జరిగిందన్నారు. చెరువు గట్టు ఆలయం అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. అలాగే వేణుగోపాల స్వామి ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు. చెరువుగట్టు జాతర తర్వాత ఈ ప్రాంతంలో రెండో పెద్ద జాతర వేణుగోపాలస్వామి వారి జాతర అని తెలిపారు.

## మరోసారి కులగణన

తరువాయి భాగం

ఈ నేపథ్యంలో వారిని రాష్ట్ర జనాభా లెక్కల్లోకి తీసుకురావడం కోసం మరోసారి సర్వే చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో మార్చిలో కేబినెట్ లో తీర్మానం పెట్టనున్నట్లు వెల్లడించారు. అనంతరం శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు ఆమోదంతో చట్టబద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపి, ఒత్తిడి తెచ్చి పార్లమెంటులో ఆమోదానికి కృషిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకుల అభిప్రాయాలను తీసుకుని, రిజర్వేషన్లపై కలిసి వచ్చే పార్టీలను కలుపుకుని పోతామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని భట్టి వెల్లడించారు. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పికొడతామని, రాజకీయ లబ్ధి పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నట్లు చెప్పారు. జనాభాలో 50 శాతానికిపైగా ఉన్నవారికి న్యాయం చేయాలనేది తమ ఆలోచనని, లక్ష్యాలు చేరడానికి భారం మోయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.కులగణన సర్వేలో పాల్గొనని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రజలకు సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లో వచ్చేలా చూసుకోవాలని అన్నారు. కులగణన సర్వే చేసి లెక్కలు శాసనసభలో ప్రవేశపెట్టామని, కులగణన సర్వేలో 3.1 శాతం మంది పాల్గొనలేదని, కొందరు ఉద్దేశపూర్వకంగానే లెక్కలు ఇవ్వడానికి ముందుకు రాలేదని వెల్లడించారు. కేసీఆర్, కేటీఆర్ వంటి వారు ఉద్దేశపూర్వకంగానే సర్వేకు సహకరించలేదని భట్టి మీడియాకు తెలిపారు.

## మాఘ పౌర్ణమి సందర్భంగా మహా కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

తరువాయి భాగం

ఘాట్ లన్నీకిక్కిరిసిపోతున్నాయిబుధవారం ఉదయం 6 గంటల వరకు 73 లక్షలకుపైగా ప్రజలు పుణ్యస్నానాలు చేశారని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకూ పుణ్యస్నానాలు చేసినవారి సంఖ్య 46.25 కోట్లు దాటిందని ప్రకటించింది. మాఘపూర్ణిమ పర్వదినం సందర్భంగా మంగళవారం నుంచి కొనసాగుతున్న భక్తుల రద్దీ, బుధవారం నాటికి మరింత పెరిగిపోయింది. భక్తులపై హెలికాప్టర్ నుంచి పూలవర్షం కురిపించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉత్తర్‌ప్రదేశ్ సర్కార్ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లఖ్‌నవూ నుంచి ఏర్పాట్లను, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, పార్కింగ్‌కు కేటాయించిన స్థలాలను మాత్రమే ఉపయోగించాలని మహాకుంభమేళా పరిపాలన యంత్రాంగం భక్తులను అభ్యర్థించింది. మాఘ పూర్ణిమ స్నానంతో నెల రోజుల పాటు జరిగే కల్పవాలు కూడా ముగుస్తాయి.



## క్రీడాలతో మానసిక ఉల్లాసం

- ఎస్టి సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్
- క్రికెట్ మ్యాచ్ల ప్రారంభోత్సవం
- ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

జహీరాబాద్, విశాలభారతి: క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శరీరత్వం లభిస్తుందని సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం మండలంలోని పిచేర్యాగడి పాత తండా, గ్రామ పంచాయతీలో గల కొత్త తాండలో యువకులు ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ వారు ముఖ్య అతిథిగా ఆయన హాజరై టాస్ ఎగరావేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రీడాలతో మానసిక ఉల్లాసం ఉటుందని అన్నారు.యువత క్రీడాల్లో రాణించాలని తెలిపారు. గ్రామ పంచాయతీలో గల రెండు తాండల యువతకు తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా తండా యువ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి,యువ సేన టీమ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో తండా యువత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
13.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## కరెంట్ షాక్ తో మత్స్యకారుడు మృతి

**నర్సింహులపేట, విశాలభారతి:**

రామన్న గూడెం గ్రామానికి చెందిన దుండి ఉప్పలయ్య తండ్రి దుండి బిక్షం వయస్సు 45 సంవత్సరాలు భార్య మంజుల ఇద్దరు పిల్లలు ఉన్నారు. చాపల వేటకు వెంకన్న చెరువు సమీపములో గుంటలో చాపల వేటకు వెళ్లి కరెంట్ షాక్ గుర్తై మత్స్యకారుడు మృతి చెందాడు. స్థానికులు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించడంతో స్థానిక ఎస్సై సురేష్ సమాచారాన్ని తెలుసుకొని విచారించి పోస్టుమార్టం నిమిత్తం మత్స్యకారుని మృతదేహాన్ని మహబూబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగింది తన భర్త చేపల వేటకు వెళ్లి కరెంట్ షాక్ గుర్తై మృతి చెందడాన్ని తన భార్యకు చెప్పడంతో బోరున విలపించారు ఊరి స్థానికులు తమ ఆర్థిక పరిస్థితిని చూసి చెలించి ప్రభుత్వం మత్స్యకారునికి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆర్థిక సాయం చేయాలని కోరారు.



## చిలుకూరు అర్చకుడిపై దాడి హేయమైన చర్య

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజకుమార్
- అర్చకులు రంగరాజన్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు సీపీ రంగరాజన్‌పై దాడి హేయమైన చర్య అని దాడిని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజకుమార్ తీవ్రంగా ఖండించారు. కొంతమంది దాడికి పాల్పడిన చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం బర్రె రాజకుమార్ మాట్లాడుతూ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి సభ్య సమాజం తలదించుకునేలా ఉందని చెప్పారు. ఉన్నతస్థాయి పదవులను వదులుకొని సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారని అన్నారు. భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారని చెప్పారు. అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి దురదృష్టకరమని అన్నారు. యువతకు, విద్యార్థులకు ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేస్తున్న ఆయన దేవాలయాలను, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విషయంలో ముందువరసలో ఉన్నారన్నారు. ఈ దాడిని సమాజంలోని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు. ప్రభుత్వం నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటుందని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రాచమల్ల జగన్ మోహన్, మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వర్ రావు, జోర్క ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.






# యూనిట్ ఆఫ్ అమరావతి

- (హై స్పిరిట్ ఆఫ్ ఎలైట్ )వైన్స్ సిట్టింగ్ పరిమితి ఎకరమా?
- అరెకరం స్థలంలో తినుబండారాలకు ఏర్పాటు
- ఎక్సైజ్ సీఐ జరా దెకో సాబ్.
- రోడ్లపై అడ్డగోలుగా పార్కింగ్
- చోద్యం చూస్తున్న ఆబ్కారి శాఖ, ట్రాఫిక్ పోలీసులు
- మద్యం వ్యాపారుల నుంచి అనధికారిక వసూళ్లు..?

**ఎల్బీనగర్ విశాలభారతి :**

రాష్ట్రం ప్రభుత్వం మద్యం అమ్మకాలతో వచ్చే ఆదాయంపై ఆధారపడడంతో అబ్కారీ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగానే సరూర్నగర్ ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న వైన్ షాపులు, సాగర్ రింగ్ రోడ్ లో ఉన్న యూనిట్ ఆఫ్ అమరావతి (హై స్పిరిట్ ఆఫ్ ఎలైట్ )వైన్స్ పార్కింగ్ సుమారు అరెకరం స్థలాన్ని, సుమారు ఎగరం సిట్టింగ్లకు ఉపయోగిస్తున్నారు. ఈ ప్రాంతంలో వైన్స్ యజమానులు ఎక్కడా, ఏవిధమైన నిబంధనలు. పాటించడం లేదు. ఇక జాతీయ రహదారిపై వైన్ షాపులకు గానీ, బార్లకు గానీ ఎటువంటి అనుమతి ఉండదు. అయినా అడుగుకో వైన్ షాపు, వంద మీటర్లకో బార్ షాపులు దర్శనమి స్తాయి. వీటిని నియత్రించాల్సిన ఎక్సైజ్ అధికా రులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలున్నాయి. వీటికి తోడు ప్రస్తుతం ప్రతి వైన్ షాపు వద్ద వాక్ఇన్ లిక్కర్ హౌజ్లు ఏర్పడ్డాయి.

**నిబంధనలే అధికారులకు వరం.!**

బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగకుండా ప్రతి షాపుకి పర్మిట్ రూంకు ప్రభుత్వం అనుమ తి ఇచ్చింది. అయితే ఇది 10x 10 చదరపు దుగుల విస్తీర్ణంలో మాత్రమే ఉండాలి. సిట్టం గ్రీకు ఎటువంటి అవకాశం ఉండకూడదు. వండిన ఆహార పదార్థాలు సరఫరా చేయరాదు.

రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతుంది. రాష్ట్ర ప్ర భుత్వం మద్యాన్నే ప్రధాన ఆదాయ వనరుగా చేసుకోవడంతో విచ్చలవిడిగా మద్యం అమ్మ కాలు జోరందుకున్నాయి. ప్రజాల బస్ స్టాప్,గుడి,. బడి, జాతీ య రహదారి అనే తేడా లేకుండా యథేచ్చగా మ ద్యం విక్రయాలను చేస్తూ ప్రభుత్వానికి ఆ యాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వమే మద్యం అమ్మకాలు పెంచాలని అబ్కారీ శాఖను ఆదేశం చడంతో ఎక్సైజ్ అధికారులు వైన్ షాప్ల యా జమాన్యాలతో కుమ్మక్కై అడ్డదారులను ప్రోత్సహి స్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైన్ షాపులు ఎక్కడా నిబంధనలు పాటించడం లేదు.

అధికారులు మద్యం వ్యాపారుల నుంచి అనధికారిక వసూళ్లకు పాల్పడడం వల్లే ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రతి రోజు మద్యం విక్రయించారనే వివరాలు విధిగా స్టాక్ లుక్లో నమోదు చేయాలి. చాలా మంది ఈ స్టాక్ బుక్కు సక్రమంగా నిర్వహించారు. ఒకవేళ ఎక్సైజ్ అధికారుల తనిఖీలలో వివరాలు సరిగా నమోదు చేయలేదని గుర్తిస్తే రూ.10 వేల నుండి రూ.20 వేల వరకు జరిమా నా విధించాలి. పర్మిట్ రూం స్థలం పరిమితికి మించిన విస్తీర్ణంలో ఉంటే అక్కడ ఉన్న ఒక్కొక్క మందుబాబు పై వెయ్యి రూపాయల జరిమానా విరిస్తూ వైన్ షాప్ యాజమాన్యాల నుంచి వ సూలు చేయాలి. కానీ ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో నిబంధనలను బేఖాతరు చేస్తు న్నారని విమర్శలు సరూర్నగర్ ఎక్సైజ్ పరిధిలో జోరుగా వినిపిస్తున్నాయి. మరి సరూర్నగర్ ఎక్సజ్ సీఐ ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూదాం.

అసలు వైన్సుల్లో తినుబండారాలు విక్రయించవచ్చా? వైన్స్ యజమాన్యాలు వారి నుంచి ఎంత వసూలు చేస్తున్నారు రోజు వారీగా మరో కథనం.... రేపటి కథనంలో.



## సీఎంఆర్ఎఫ్ తో పేదలకు మెరుగైన వైద్యం

- పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్
- లబ్ధిదారులకు రూ.8,85,500/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పటాన్ చెరు,విశాలభారతి:**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల మెరుగైన వైద్యానికి ఎంతో సహాయపడుతోందని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరువ నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

పటాన్ చెరు నియోజవర్గానికి చెందిన 17 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 8,85,500 రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం కాట శ్రీనివాస్ గౌడ్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అన్ని విధాల అండగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు ప్రభుత్వం కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను పేద ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని కాట శ్రీనివాస్ గౌడ్ కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బీరంగూడ గుట్ట ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు శివానందం, శ్రీహరి, హాబీబ్ జానీ, పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను గాంధీ ని కలిసిన శ్రీరామ్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు

## కొండాపూర్ శ్రీరాం నగర్ ఏ బ్లాక్ సమస్యలు పరిష్కరించండి

- ఎమ్మెల్యే గాంధీని కలిసిన కాలనీవాసులు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాంనగర్ ఏ బ్లాక్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు కాలనీ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని అదేవిధంగా శ్రీ రాంనగర్ కాలనీలో ప్రధాన రహదారి నుండి కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వరకు రోడ్డు వేయాలని కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డు ను వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని గాంధీని వినతి పత్రంలో కోరారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ త్వరలోనే శ్రీరాం నగర్ కాలనీ లో పర్యటిస్తానని కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.త్వరలనే ప్రభుత్వ ఆసుపత్రి వరకు సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాంద్ పాషా, శ్రీ రాం నగర్ కాలనీ ప్రెసిడెంట్ శివకుమార్, విజయ్ కుమార్ ,వెంకట రమణ, రాజ్ కుమార్, నారాయణ, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## 'కంపోస్టింగ్ నిర్వహణపై శిక్షణ'

**తుర్కయంజాల్, విశాలభారతి:**

కంపోస్టింగ్, పొడి వనరుల కేంద్ర నిర్వహణపై తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లిలోని డీఆర్సీ సెంటర్‌లో శిక్షణాతరగతులను నిర్వహించారు. 8 మున్సిపాలిటీలకు చెందిన ప్రతినిధులు ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నట్లు తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి తెలిపారు. 8 మున్సిపాలిటీల కమిషనర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పర్యావరణ ఇంజినీర్లు, వార్డు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కంపోస్టింగ్, ఘన వ్యర్థాల నిర్వహణ, ఆధునిక పద్ధతులలో ఘన వ్యర్థాల నిర్వహణ, చెత్త సేకరణపై సీడీవో హేమలత అవగాహన కల్పించారు. నైపుణ్య శిక్షణ కార్యక్రమం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పలువురు అధికారులు పేర్కొన్నట్లు కమిషనర్ అమరేందర్‌రెడ్డి తెలిపారు. వికారాబాద్, తాండూర్, పరిగి, సదాశివపేట్, నారాయణఖేడ్, ఆందోల్-జోగిపేట్, కొడంగల్, జహీరాబాద్ మున్సిపాలిటీల ప్రతినిధులు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

## డిజిటల్ బోర్డును తప్పక వినియోగించాలి

- డిఇఓ విజయకుమారి

**కూకట్ పల్లి,విశాలభారతి:**

బాలానగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న IFP ట్రైనింగ్ కి మేడ్చల్ జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు పాఠశాలలో ఐఎఫ్పీ లను సమర్థవంతంగా వినియోగించి డిజిటల్ బోధనతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టుల్లో డిజిటల్ బోర్డు వినియోగం పట్ల తగిన నైపుణ్యాలు పెంపొందించుకొని తరగతి గదిలో



ప్రతి రోజూ లాగిన్ అయి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సర్వమతాల సారాంశం ఒక్కటే

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు(జిన్నారం),విశాలభారతి**

విశ్వంలోని అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతి ఒక్కరు పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధి లోని శివనగర్ గ్రామంలో గల ఏర్పాటు చేసిన జామియా మదర్సా 84 వ వార్షిక ఉత్సవంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరు అందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని అన్ని మతాల ప్రార్థన మందిరాలు నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడం జరిగిందని గుర్తు చేశారు. సొంత నిధులతో గుడిలు, చర్చిలు, మసీదులు నిర్మించి దైవచింతనను పెంపొందించామని తెలిపారు. భవిష్యత్తులోను అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.



## 93 లక్షల గృహాలకు డిజిటల్ కనెక్టివిటీ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:రాష్ట్రంలోని 93 లక్షల గృహాలను డిజిటల్ కనెక్టివిటీ పరిధిలోకి తీసుకురానున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. టీ ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించినట్లు బుధవారం సచివాలయంలో తనను కలిసిన ప్రపంచబ్యాంకు ప్రతినిధుల బృందానికి వివరించారు. పైలట్ ప్రాజెక్టు కింద డిజిటలైజేషన్ చేపట్టిన నాలుగు గ్రామాలను ఈ బృందం సందర్శించి తమ అనుభవాలను మంత్రితో పంచుకుంది. హాజిపల్లి(రంగారెడ్డి జిల్లా), మద్దూరు(నారాయణపేట), సంగుపేట(సంగారెడ్డి), అడవి శ్రీరాంపూర్(పెద్దపల్లి) గ్రామాల్లో ఇంటర్నెట్ కనెక్టివిటీతో స్థానికులకు కలిగిన ప్రయోజనాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నట్లు వైజయంతీ దేశాయ్, కింబర్లీ జాన్స్ ఆధ్వర్యంలోని ప్రపంచబ్యాంకు ప్రతినిధుల బృందం వెల్లడించింది. మరో మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు కనెక్టివిటీని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామంటూ శ్రీధర్‌బాబు వారికి తెలిపారు. ఈ సమావేశంలో ఐటీ శాఖ ఉప కార్యదర్శి భవేశ్‌మిశ్ర, టీ ఫైబర్ ఎండీ వేణుప్రసాద్, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు ఇషిరా మెహతా, అరుణ్ శర్మ, స్యూ సంజ్ ఎంగ్ పాల్గొన్నారు.



మేయర్ గద్వాల విజయలక్ష్మి కలిసిన కార్పొరేటర్ శ్రీకాంత్

## మియాపూర్ డివిజన్ అభివృద్ధికి సహకరించండి

- కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్
- మేయర్ గద్వాల విజయలక్ష్మిని కలిసి వినతి

శేరిలింగంపల్లి,విశాలభారతి:

మియాపూర్ డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా మియాపూర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ బుధవారం కలిశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటు అందించాలని మేయర్ కోరారు. మియాపూర్ డివిజన్ లో కాలనీలు విస్తరిస్తున్నందున డ్రైనేజీ, తాగునీటి విస్తరణ ,వీధి దీపాల ఏర్పాటు, సౌకర్యవంతమైన రహదారుల నిర్మాణం పరంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.శేరిలింగపల్లి నియోజకవర్గంలో పీఏసీ ఛైర్మెన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు కార్పొరేటర్ మేయర్ విజయలక్ష్మికి వివరించారు.

## గత ప్రభుత్వం రాజకీయ నేతల అండదండలతో చెరువులు, నాలాలు కబ్జా

- మధుయాష్కీ గౌడ్
- హైడ్రాకు ఫిర్యాదు చేసి ఆక్రమణలు తొలగిస్తాం
- వర్షా కాలంలోపు బాక్స్ డ్రైన్లు పూర్తిచేసి వరద ముంపు సమస్యకు పరిష్కారం చెబుతాం
- చంపాపేట, హస్తినాపురం డివిజన్లో మధుయాష్కీ గౌడ్ పర్యటన

ఎల్ బి నగర్,విశాలభారతి:

గత పదేళ్ల కాలంలో కొందరు రాజకీయ నేతలు అండదండలతో ఎల్బీనగర్లో చెరువులు, కుంటలు కబ్జాలకు గురయ్యాయని, హైడ్రా కు ఫిర్యాదు చేసి ఆ కబ్జాలను తొలగిస్తామని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ గారితో కలిసి మధుయాష్కీ గౌడ్ గారు బుధవారం చంపాపేట డివిజన్లోని ఉదయ నగర్, పద్మా నగర్, సూర్య నగర్, సామ సరస్వతి కాలనీలలో పర్యటించారు. అసంపూర్తిగా వరద నీటి నాలా పనులు నిలిచిపోయిన నేపథ్యంలో.. ఆ నాలాను పరిశీలించారు. నాలా పనులకు సంబంధించిన మ్యాప్ ను ఈ సందర్భంగా వారు పరిశీలించారు. కాలనీవాసులు తాము ఎదుర్కొంటున్న



సమస్యలను కూడా మధుయాష్కి కి, జోనల్ కమిషనర్ కి వివరించారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. నాలాలు చెరువులు ఆక్రమణకు నిదర్శనం హస్తినాపురంలోని చేపల చెరువు అని.. ఆ చెరువు ప్రాంతమంతా ఆక్రమణ గురైందని పేర్కొన్నారు. హైడ్రా కు ఫిర్యాదు చేసి ఆక్రమణలను తొలగిస్తామన్నారు. ఎస్ ఎన్ డి పి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న నాలా నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని, వచ్చే వర్షాకాలంలోపు ఆయా కాలనీవాసులకు వరద నీటి సమస్య లేకుండా చూస్తామన్నారు. నిర్ణీత సమయంలోపు బాక్స్ డ్రైన్ ను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. ఓ ఫంక్షన్ హాల్ కు చెందిన వ్యక్తులు నాలాను ఆక్రమించి పార్కింగ్ కోసం చేపట్టిన నిర్మాణాలపై స్థానికులు ఈ సందర్భంగా ఫిర్యాదు చేశారు. స్పందించిన మధుయాష్కీ నాలా ఆక్రమణలు వెంటనే తొలగించేలా అధికారులు చర్యలు చేపడతారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్, ఈఈ కార్తీక్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రతాప్, తదితర అధికారులు పాల్గొన్నారు..

*హస్తినాపురం డివిజన్లో..

హస్తినాపురం డివిజన్లోని వందనపురి కాలనీ సాగర్ ఎంక్లేవ్, రెడ్డి కాలనీలలో కార్పొరేటర్ సుజాత నాయక్ తో కలిసి మధుయాష్కీ గౌడ్ పర్యటించారు. ఆయా కాలనీలలో స్థానికులు ఎదుర్కొంటున్న వరద నీటి సమస్యలను తెలుసుకున్నారు. రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన జిమ్ ను కార్పొరేటర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించగా మధుయాష్కి జిమ్ పరికరాలను పరిశీలించారు. కాగా, అసంపూర్తిగా బాక్స్ డ్రైన్ నిర్మాణం కారణంగా వరద కాలనీల మీదుగా ప్రవహిస్తుందని కాలనీవాసులు పేర్కొన్నారు. బాక్స్ డ్రైన్ ను పూర్తి చేయించాలని కోరారు. అంతేకాకుండా బాక్స్ నాలాను ఆక్రమించి షెడ్డు నిర్మించిన తీరును స్థానికులు తీసుకెళ్లి చూపించారు. ఈ సందర్భంగా.. మధుయాష్కీ మాట్లాడుతూ... వందనపురి కాలనీ, సాగర్ ఎంక్లేవ్, రెడ్డి కాలనీలలో వరద నీటి సమస్యను తీరుస్తామని, మిగిలిపోయిన బాక్స్ డ్రైన్ పనులను పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు. వర్షాకాలం వరకు వరద నీటి సమస్యను లేకుండా పరిష్కరిస్తామన్నారు. చెరువులు, కుంటలు, నాలాను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను హైడ్రాకు ఫిర్యాదు చేసి తొలగింప చేస్తామని పేర్కొన్నారు.

కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, లింగాల కిషోర్ గౌడ్, కుట్ల నర్సింహ యాదవ్, వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డ సత్యనారాయణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నల్ల రఘుమారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాయి నికేష్,బద్రీనాథ్, ఓరుగంటి నరేష్, రవీందర్ గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, ఆల వెంకటరెడ్డి, కోటగిరి శ్రీనివాస్,గుర్రం చంద్రశేఖర్, తోకటి కిరణ్, అనసూయ, దాము మహేందర్ యాదవ్ , గణేష్ రెడ్డి, షేక్ షాకీర్, లతా గౌడ్, సరిత, యాదమ్మ , రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ హరిహరక్షేత్ర ఆలయంలో వైభవంగా శివ మహాపడిపూజ

కూకట్ పల్లి, విశాలభారతి:

పరమేశ్వరుని కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం పాలకమండలి చైర్మన్ డాక్టర్ పి. నాగిరెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ శ్రీహరి హర క్షేత్ర ఆలయ ప్రాంగణంలో కోహిర్ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివ మహా పడిపూజ కార్యక్రమంలో నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కష్టనష్టాలను తట్టుకొని ప్రతి ఒక్కరు వారి జీవితంలో ఉన్నతంగా రాణించాలని వారందరికీ పరమేశ్వరుని అనుగ్రహం సిద్ధించాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, జగదీష్, సంజీవరెడ్డి, రమేష్, వికే రావు, కోహిర్ నాగరాజు యాదవ్, వేణు, రమేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సిపిఐ పార్టీ 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమం

మేడిపల్లి,విశాలభారతి:

మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో సిపిఐ పార్టీ 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమును సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డి.జి సాయిల్ గౌడ్ మరియు జిల్లా సహాయ కార్యదర్శిలు జి దామోదర్ రెడ్డి మరియు ఉమా మహేష్ లో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మీరు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు జరుపుకోవడం భారతదేశంలోనే మొట్టమొదటి పార్టీని అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ముఖ్యంగా కార్మికులకు మరియు కర్షకులకు బడుగు బలహీన వర్గాల కోసం 100 సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తూ శ్రామికుల కోసం కర్షకుల కోసం వారి హక్కుల కోసం పోరాడుతూ 100 వసంతాలు పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా భారతదేశంలో ఉన్న అన్ని వర్గాల కోసం వారి హక్కుల కోసం పోరాటాలు నిరంతరం చేస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె లక్ష్మి, మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు వి.బి బాలరాజ్, కే ప్రమీల. సిహెచ్ మాధవి. కే మహాలక్ష్మి, బి ఐలయ్య, బాపరాజు,ఇస్తారి, సోమరాజు, బొందయ్య, ఉప్పలయ్య,, మహేశ్వరి, జ్యోతి, నీలిమ, , అండాలు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్‌లో పర్యటన

- విద్యనగర్ లో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి
- సమస్యలు అడిగి తెలుసుకొన్న కార్పొరేటర్

పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్ లోని విద్యనగర్ లో పర్యటించి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో సరిపడ విద్యుత్ స్తంభాలు మరియు విద్యుత్ దీపాలు లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా మౌలిక పరిస్థితుల్లో భాగంగా సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో దుమ్ము ధూళితో కాలనీవాసుల అవస్థలు పడుతున్నారని కార్పొరేటర్ కి వివరించడంతో వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సత్తయ్య , సంక్షేమ సంఘం సభ్యులు రామారావు, పోతులూరి గారు,క్రిష్ణ , తోట చారి , బిక్షపతి , మార్కండేయ , ముత్యాలు , నాగరాజు , మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు




## ఏకెవిఆర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల ఫేర్వెల్ హంగామా

- విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి
- ముల్కనూర్ సొసైటీ జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి

విశాలభారతి,భీమదేవరపల్లి:




వీడ్కోలు పార్టీ కళాశాలలో చివరి రోజును ఎవరూ మర్చిపోని పార్టీతో ముగించే అవకాశం ! ఈ పార్టీని ఏకెవిఆర్ కళాశాలల విద్యార్థులు యాజమాన్యం బుధవారం నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా చదివి భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ముల్కనూర్ సొసైటీ జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి అన్నారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో జరిగిన ఫేర్వెల్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్ మాట్లాడుతూ, తమ కళాశాలలో చదివిన విద్యార్థులు ఎంతో మంది దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. పలువురు అధ్యాపక బృందం మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో తాము అనుకున్న గమ్యాన్ని చేరుకునేందుకు నిరంతరం పాటుపడాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె స్కూల్ ప్రిన్సిపాల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, అధ్యాపక బృందం భద్రయ్య, రాజు, ఓదేలు, రజిని, సురేష్, ఐలయ్య, శ్రీనివాస్, రాజిరెడ్డి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో ఘనంగా గోశాల పూజలు

సూర్యాపేట,విశాలభారతి:

సూర్యాపేట సాయిబాబా ఆలయం ప్రక్కన నూతనం గా నిర్మించిన గోశాల ప్రారంభ పూజలు బుధవారంతో ఘన ముగిశాయి . ఈ సందర్భంగా వేద పండితులు గూడూరు గోపికృష్ణ నిత్యార్చన, సంపుటిత శ్రీ సూక్త సహిత లక్ష్మీ హోమం, సుదర్శన హోమం, శాంతి హోమం ప్రాయశ్చిత హోమం జయాది హోమం, మహా మంగళ పూర్ణాహుతి తో పాటు వృషభ గోమాత కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం కలశ ఉద్వాసన, అవభృధ స్నానం, మహా ఆశీర్వచనం నిర్వహించి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. భక్తులు



పెద్ద ఎత్తున పాల్గొని పూజలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి దంపతులు, వేద పండితులు బ్రహ్మశ్రీ నోరి నారాయణమూర్తి , మందిర చైర్మన్ కర్నాటి రవికుమార్, ప్రధాన కార్యదర్శి మన్నెం సదాశివరెడ్డి, కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్ , చలువాది రామారావు, గజ్జల మురళీకృష్ణ,తల్లాడ వెంకటేశ్వర్లు, కందిమల్ల శంకర్, మొరిశెట్టి శ్రీనివాస్, గుండా రమేష్, నరేందర్ రెడ్డి, తల్లాడ ప్రసన్న, దోసపాటి యోగి రామ్ పవన్ కుమార్, పటేల్ నరసింహారెడ్డి, బొమ్మిడి శ్రీనివాస్, రాంబాబు, రేపు సూర్యనారాయణ,ఆలయ అర్చకులు వలివేటి విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మలు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం,
13.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## లగణన పేరుతో ఇంటింటికీ వెళ్లి రీ-సర్వే చేయాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో: కులగణన సర్వేలో 3.1 శాతం మంది పాల్గొనలేదని, వారి కోసం మళ్లీ రీ-సర్వే చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం దుర్మార్గమని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఒక ప్రకటనలో విమర్శించారు. "కులగణన సర్వే అంతా తప్పులతడక. ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం.. తెలంగాణలో 3.35 కోట్ల మందికి పైగా ఓటర్లున్నారు. ఓటుహక్కు లేనివారు.. ఒకటో తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థుల సంఖ్య 60 లక్షలుగా నమోదైంది. వీరు కాకుండా పాఠశాలకు వెళ్లనివారు, 0 నుంచి 5 ఏళ్లలోపు పిల్లలు మరో 30 లక్షల మందికిపైగా ఉన్నారు. ఈ లెక్కన తెలంగాణ జనాభా 4.30 కోట్లు దాటుతుంది. రాష్ట్రంలో ఆధార్ కార్డులున్న వారి సంఖ్య 3.95 కోట్లు. కులగణన సర్వేలో జనాభా 3.70 కోట్లకు కుదించడం దారుణం. వివిధ బీసీ కులాల జనాభాను ఉద్దేశపూర్వకంగానే తగ్గించేందుకు కుట్ర చేసినట్లు స్పష్టంగా కన్పిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనే దమ్ము లేక 3.1 శాతం కుటుంబాలకు రీ-సర్వే సాకుతో మళ్లీ హైడ్రామా చేయడం సిగ్గుచేటు. కులగణన విషయంలో ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలి. తప్పిదాలను సరిచేసుకోవాలి. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ వెళ్లి 'కులగణన' పేరుతో రీ-సర్వే చేయాలి" అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.



## వార్షికోత్సవ జల్సా వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఆమనగల్లు,విశాలభారతి: ఆమనగల్లు పట్టణంలోని బిఎన్ ఆర్ గార్డెన్లో ఈ నెల 16న మదర్సా దారుల్ ఉలుం అన్వారే ముస్తఫా ఆధ్వర్యంలో పదకొండవ వార్షికోత్సవ జల్సా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మదర్సా అధ్యక్షులు సయ్యద్ ఖలీల్ తెలిపారు. అందులో భాగంగా బుధవారం జల్సా కు సంబంధించిన వాల్ పోస్టర్లను స్థానిక మైనార్టీ నాయకులు కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మొఖస్సిరె ఖురాన్ తర్జుమానె, ఖదెరియత్, హజ్రత్ అల్లామా,మౌలాన, హఫిజ్వాఖరి, డా॥ సయ్యద్ రిజ్వాన్పాష ఖాద్రిసాహెబ్, సదర్ నషిన్ ఖురాన్ అకాడమి హైద్రాబాద్, హజ్రత్ అల్లామా, మౌలానా సయ్యద్ రవూఫ్ అలీ ఖాద్రి ముల్తాని సాహెబ్ కిబల సదర్ ముదరిస్ దారులులుమ్ అరేబియా కౌరంపేట్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 1గంటల వరకు జరిగే కార్యక్రమానికి ముస్లిం మైనార్టీ సోదరి, సోదరిమణులు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సయ్యద్ ఖలీల్ పిలుపునిచ్చారు. ఈ జల్సా మదర్సా ప్రిన్సిపల్ మౌలానా అబ్దుల్ కరీమ్, ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మత గురువు లతిఫ్,మహబూబ్,బాబా, షరీఫ్,జహంగీర్,షఫీయుల్ల,అలీమ్,అబ్బు,హాఫిజ్,అహ్మద్, సయ్యద్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.




## గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- ప్రారంభించిన లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్

సూర్యాపేట,విశాలభారతి: లయన్స్ ఐ హాస్పిటల్, లయన్స్ క్లబ్ సూర్యాపేట వారి సహకారంతో సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45 వ వార్డు నందు గండూరి రామస్వామి వాటర్ ప్లాంట్ వద్ద బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యానగర్ నందు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ మరియు బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ కు అభినందనలు తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ నందు కోటి రూపాయల విలువ చేసే అత్యాధునిక పరికరాలతో సురక్షితమైన కంటి ఆపరేషన్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండూరి కృపాకర్ మాట్లాడుతూ వార్డు లోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి పరిక్షల అనంతరం కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి జమ్మిగడ్డలో గల లయన్స్ కంటి ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్ లు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 45 వ వార్డులో కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ దంపతులు ప్రజలకు అందుబాటులో వుండి నిత్యం పేదలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నూకల వెంకటరెడ్డి, జోన్ చైర్మన్ దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, మీలా వంశి, వెంపటి శభరినాథ్, బండారు రాజా, కుమ్మరికుంట్ల లింగయ్య, భావ్ సింగ్, నూక వెంకటేశం గుప్త, మిర్యాల సుధాకర్, బెజగం ఫణి, వుల్లి రామాచారి, బొమ్మగాని సైదులు, ముద్ద భిక్షపతి, జానయ్య, మాశెట్టి శ్రీనివాసులు, గంట పవన్ ఆప్టమాలజిస్ట్, బాణాల వీరేంద్ర చారి, సందీప్, కార్తిక్, కళ్యాణ్, వేణు,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న దుకాణదారులు

- అయోమయంలో మందు బాబులు
- యాజమాన్యాన్ని నిలదీసిన మద్యం ప్రియులు



నూతనకల్, విశాలభారతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్యం(బీర్లు) ధరల రేట్లను పెంచింది.పెంచిన రేట్లను బుధవారం నుండి అమలులోనికి తీసుకు వచ్చింది.కాగా మద్యం దుకాణాలలో ఉన్న పాత స్టాకు ను మద్యం దుకాణదారులు పాత రేట్లకు విక్రయించవలసి ఉండగా బుధవారం నుండి రేట్లు పెరిగాయని నూతన రేట్లు అమలులోనికి వచ్చాయని పాత స్టాకు బీర్లను కూడా కొత్త రేట్లకు అమ్మడంతో మద్యం దుకాణాదారులను మద్యం ప్రియులు నిలదీశారు.మందు బాబులు బీర్లు కొనడానికి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మద్యం దుకాణం,శ్రీ బాలాజీ మద్యం దుకాణం లకు వెళ్లి రెండు బీర్లను అడగగా రెండు బీర్లకు 360 రూపాయలు చెల్లించమనడంతో 150 రూపాయలకు ఒక బీరు చొప్పున రెండు బీర్లకు 300 అవుతుంది కదా 60 రూపాయలు ఎక్కువ అడుగుతున్నారు. ఎందుకని ప్రశ్నించగా ఈరోజు నుండి రేట్లు పెరిగాయని చెప్పడంతో బీరు సీసాల పైన రేట్లు పాతవి ఉన్నాయి కదా కొత్త రేట్లు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించడంతో దుకాణదారులకి మద్యం ప్రియులకి మధ్య వాగ్వివాదం జరిగింది. అయినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో బీర్లను విక్రయించి ఎక్కువ డబ్బులను చెల్లించాల్సి రావడంతో అయోమయ స్థితిలో పడినట్లు వారు తెలిపారు.పాత స్టాక్ కు కొత్త రేట్లు ఏంటి అని వారు ప్రశ్నించినప్పటికీ ఈరోజునుండే కొత్త రేట్లు అమలులోకి వచ్చాయని యాజమాన్యం వారు తెగేసి చెప్పడంతో గత్యంతరం లేక ఎక్కువ డబ్బులను వెచ్చించి బీర్లను విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మందు ప్రియులు వాపోయారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం బుధవారం నుండి వచ్చిన కొత్త స్టాక్ ను మాత్రమే నూతన ధరలతో విక్రయించాల్సి ఉండగా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో ఉండడంతో పాత ధరలకు విక్రయించాల్సిన బీర్లను అధిక ధరలకు విక్రయిస్తున్నారు.కొత్తగా వచ్చిన స్టాక్ ను మాత్రమే నూతన రేట్లకు విక్రయించాలనే ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను పక్కకు పెట్టి ఇదే అదునుగా మద్యం దుకాణదారులు కొత్త రేట్లు చెప్పి మద్యం ప్రియుల జేబులకు చిల్లులు వేస్తూ అధిక లాభాలను గడిస్తున్నారు.

# దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర పోలీసు బందోబస్తు

- 2000 మంది పోలీస్ బందోబస్తుతో పటిష్ఠ భద్రత.
- 68 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా.
- దొంగతనాల నివారణకు పోలీస్ స్పెషల్ టీమ్స్.
- మహిళల రక్షణకు షీ టీమ్స్ సిబ్బందిని, మహిళా సిబ్బందిని నియమించాం.
- జాతర ప్రాంగణంలో బెట్టింగ్ లు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చర్యలు.
- 16 వ తేది తెల్లవారు జాము నుండి జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్లింపు.
- దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర పోలీసు బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



సూర్యాపేట,విశాలభారతి: తెలంగాణ రాష్ట్ర రెండవ అతిపెద్ద జాతర దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవి, స్థానిక సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక ఎస్ఐ మహేశ్వర్ లతో కలిసి జాతర ప్రాంగణంలో పోలీసు భద్రత ఏర్పాట్లను, బందోబస్తు ఏర్పాట్లను, జాతర రూట్ మ్యాప్,గ్లోబల్ మ్యాప్ లను బుధవారం పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తుల యొక్క వాహనాలు నిలపటానికి ఏర్పాటు చేసిన భారీ పార్కింగ్ ప్రదేశాలను, సిబ్బంది వసతి, జాతరకు వచ్చి పోయే మార్గాలు, జాతర ప్రాంగణంలో బారికెడ్ ల ఏర్పాటు, దేవస్థానం రక్షణ ను ఎస్పీ గారు పరిశీలించారు. జాతరకు వచ్చిపోయే అన్ని మార్గాలలో భక్తుల వాహనాల వల్ల, భక్తుల రద్దీ వల్ల ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. జాతర ప్రారంభమయ్యే 16వ తేదీ నుండి జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్లింపులు ఉంటాయని హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే వాహనాలను నార్కెట్ పల్లి వద్ద నల్గొండ మీదుగా మిర్యాలగూడ హుజూర్నగర్ కోదాడ వైపు మళ్లించడం చేస్తున్నామని ,అలాగే విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలను కోదాడ వద్ద హుజూర్నగర్ నల్గొండ వైపుగా మళ్లింపు చేస్తున్నామని తెలిపారు.వాహనాల మళ్లింపులు ఉంటాయి కాబట్టి వాహనదారులు ముందుగా గమనించాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతర నిర్వహణకు అన్ని ఏర్పాటు పూర్తి చేశాం, జాతర నిర్వహణకు అన్ని భద్రత చర్యలు తీసుకున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తారు, జాతరకు 2,000 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట రక్షణ బందోబస్తు ఏర్పాటు చేశామని, ఇతర జిల్లాల పోలీసు సిబ్బందిని కూడా ఉపయోగిస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు దైవదర్శన సౌకర్యం కలిగించడం పోలీసు ముఖ్య విధి అని తెలిపారు. జిల్లా యంత్రాంగం, ఇతర శాఖలతో కలిసి పని చేస్తామని తెలిపినారు. జాతర ప్రాంగణంలో 68 సీసీ కెమెరాలతో నిఘా ఉంచామని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేసి 24గంటలు నిఘా ఉంచుతామని తెలిపారు. దొంగతనాలు జరగకుండా పోలీస్ స్పెషల్ టీమ్స్, సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిబ్బంది, టెక్నికల్ టీమ్స్, క్రైమ్ కంట్రోల్ టీమ్స్ ను ఏర్పాటు చేశాం అన్నారు, ప్రత్యేక టీమ్స్ సిబ్బంది మఫ్టీలో తిరుగుతూ అనుమానితులను, కొత్త వ్యక్తులను గుర్తించి దొంగతనాల నివారణకు కృషి చేస్తారని తెలిపారు. మహిళల భద్రతకు సంభందించి షీ టీమ్స్ సిబ్బంది అందుబాటులో ఉంటారు, షీ టీమ్స్ సాధారణ భక్తుల్లాగా ప్రజల్లో కలిసిపోయి మహిళల పట్ల అసభ్యకరంగా ఎవరైనా ప్రవర్తిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. జాతర ప్రదేశంలో పోలీస్ కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని అత్యవసర సమయంలో పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవడానికి పోలీస్ హెల్ప్ లైన్ సెంటర్లను లేదా అందుబాటులో ఉన్న పోలీసులను సంప్రదించవచ్చని కోరారు. ఎవరైనా తప్పిపోయినట్లయితే కంట్రోల్ రూమ్ ద్వారా సహాయం పొందవచ్చు అని అన్నారు. చెరువు నిండుగా ఉన్నందున చెరువు వైపు ఎవరు వెళ్లకుండా భారీకెడ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పిల్లల, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి అన్నారు.ఎస్పీ వెంట అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, సీఐ లు శ్రీను, రఘువీర్, వీర రాఘవులు, స్థానిక ఎస్ ఐ మహేశ్వర్, ఎస్ ఐ లు సాయిరామ్, శ్రీకాంత్, బాలు నాయక్, వీరయ్య, సిబ్బంది ఉన్నారు



## సంత్ రవిదాస్ సమతా మూర్తి

- ఘనంగా సంత్ రవిదాస్ 648 వ జయంతి
- దళిత రత్న రేణికుంట్ల సాంబయ్య

విశాలభారతి, ఎల్కతుర్తి: ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బహుజన సంఘాల ఆధ్వర్యంలో సంత్ రవిదాస్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న రేణికుంట్ల సాంబయ్య మాట్లాడుతూ సంత్ రవిదాస్ సమతా మూర్తి అని ఆ రోజులలో అంటరానితనం పైనా అధ్యాయనం చేసి భూమి మీద కులం మతం అనేది లేదని బహుజనులందరూ ఈ భూమి పుత్రులని అన్నారని తెలియజేశారు. మనుషులందరూ సమానమేనని తన బోధన ద్వారా చైతన్యవంతులను చేశారని ఆయన ఆశయాలను కాన్షిరాం ఆదర్శంగా తీసుకొని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని స్థాపించారు. దళితులు ఉంటే రాజ్యాధికారం సింహాసనం మీద ఉండాలని లేకుంటే స్మశానంలో ఉండాలని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసామాజి పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు సిపిఐ మండల సహాయ కార్యదర్శి శనిగరపు రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు



## భూమయ్య చిత్రపటానికి నివాళులర్పించిన జంగా రాఘవ రెడ్డి

దేవరుప్పల, విశాలభారతి: పెద్దమడూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రుద్రోజు భాస్కర్ చారి తండ్రి భూమయ్య చారి ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి నరసింహ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.



## మున్నూరుకాపు నాయకుల ముందస్తు అరెస్ట్

నేరేడుచర్ల, విశాలభారతి: ఇటీవల తెలంగాణ జరిగిన కుల గణనలలో మున్నూరు కాపుల జనాభాను తక్కువ చేసి చూపించడాన్ని నిరసిస్తూ,సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడించే కార్యక్రమాన్ని భగ్నం చేసే ప్రక్రియలో భాగంగా, నేరేడుచర్ల పట్టణానికి చెందిన జిల్లా మున్నూరు కాపు నాయకులు ధూళిపాళ ధనుంజయ నాయుడు, బాల వెంకటేశ్వర్లు, కాలం నాగయ్య, అంబటి నాగేశ్వరరావు, వెన్నం సురేష్ లను ముందస్తు అరెస్టు చేసి తెల్లవారుజాము నుంచి పోలీస్ స్టేషన్లో ఉంచినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులు మాకు ఏమీ కొత్త కాదని, అరెస్టులతో ఉద్యమాలను అనగదొక్కాలని చూస్తే మరింత లేస్తాయని, జనాభా లెక్కల ప్రక్రియను ప్రజల ముందు ఉంచాలని సిఎస్ శాంతకుమారికి కుల గణన లెక్క ఇవ్వడం సరికాదని, తక్షణమే బయటపెట్టి నిజా, నిజాలు నిగ్గు తేల్చాలని వారు డిమాండ్ చేశారు.



## అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ

నూతనకల్, విశాలభారతి: కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు , విద్యార్థిని లకు పంపిణీ చేయడం జరిగింది. నూతనకల్ మండలం లోని గుండ్లసింగారం గ్రామంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం లోని 10వ తరగతి విద్యార్థులకు అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి సహకారంతో పరీక్షా ప్యాడ్లు,పెన్నులు, స్కేళ్లు ,పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,సభ్యులు మూడ్ మోహన్ నాయక్ ,మరికంటి అశోక్, నాగు, పాఠశాల టీచర్లు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



cinema updates



## తగలబెట్టేలా కింగ్‌డమ్

ఎప్పుడూ కొత్తదనం అందించాలనే ప్రయత్నంలో విజయ్ దేవరకొండ మరోసారి తన స్టైల్ మార్చాడు. నెక్స్ట్ రానున్న VD12 పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టైటిల్ టీజర్ విడుదల కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా కంటెంట్ కు తగ్గట్లే కింగ్‌డమ్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా, కథలోని ఇంటెన్స్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నట్లు తెలుస్తోంది. టీజర్ చూస్తే, విజయ్ దేవరకొండ ఈసారి తన అభిమానులకు హై వోల్టేజ్ యాక్షన్ డోస్ తో సరికొత్త ఫ్లేవర్ అందించబోతున్నాడు అని స్పష్టంగా తెలుస్తోంది. ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో మొదలైన టీజర్ లో 'అలసట లేని భీకర యుద్ధం.. అలలుగా పారే ఎరుల రక్తం. వలసపోయినా.. అలసిపోయినా.. ఆగిపోనిది ఈ రణం... అంటూ ఒక ప్రాంతానికి సంబంధించిన ఊచకోత అంశాలను చూపించారు. చివరికి ఈ అలజడి ఎవరి కోసం అనే లైన్స్ హైలెట్ అవుతున్నాయి. అలాగే రణభూమిని చీల్చుకుని పుట్టే కొత్త రాజుకోసం.. అని దేవరకొండ క్యారెక్టర్ ను పరిచయం చేశారు. కాలాచక్రాన్ని బద్దలుకొట్టి పునార్జన్మనెత్తిన నాయకుడి కోసం అంటూ కథలో ఏదో న్యూ పాయింట్ ఉన్నట్లు హింట్ ఇచ్చేశారు. తారక్ ఇచ్చిన వాయిస్ ఓవర్ టీజర్ కు పవర్ఫుల్ గా సెట్టయ్యింది. అలాగే విజయ్ దేవరకొండ ఖైదీల మధ్య ఉన్న తీరు, గట్టిగా అరిచే విధానం చూస్తుంటే తెలియని భావోద్వేగాలతో ఆ క్యారెక్టర్ ఉండనున్నట్లు అర్ధమవుతుంది. అలాగే చివర్లో ఏమైనా చేస్తా సార్.. మొత్తం తగలబెట్టేస్తా అంటూ హీరో చెప్పిన మాటలు కూడా హై వోల్టేజ్ వైబ్ క్రియేట్ చేస్తున్నాయి. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో, యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. విజువల్స్ చూస్తుంటే అసలు జెర్సీ సినిమా తీసిన దర్శకుడేనా ఈ సినిమా తీస్తోంది అనేలా డౌట్ రాకుండా ఉండదు. నిర్మాత నాగవంశీ చెప్పినట్లు.. గౌతమ్ KGF తీస్తే ఎలా ఉంటుందో అలా ఉంటుంది ఈ సినిమా.. అనేది నిజమయ్యేలా ఉంది.



## బాలీవుడ్‌లో బంపరాఫర్

'పుష్ప-2'లో ఐటెంసాంగ్ 'కిస్సిక్' కథానాయిక శ్రీలీల జాతకాన్నే మార్చివేసింది. ముఖ్యంగా ఈ పాటతో ఉత్తరాది యువతరంలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుందీ అమ్మడు. దీంతో బాలీవుడ్ వరుస అవకాశాలు వరిస్తున్నాయి. ఇప్పటికే యువహీరో ఇబ్రహీమ్ అలీఖాన్ సరసన ఓ చిత్రంలో నాయికగా నటిస్తున్నది శ్రీలీల. ఆమెకిది తొలి హిందీ చిత్రం. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో భారీ ఆఫర్‌ను దక్కించుకుంది. అగ్ర హీరో కార్తిక్ ఆర్యన్ సరసన కథానాయికగా నటించనుంది. అనురాగ్‌బసు దర్శకత్వం వహిస్తారు. తొలుత త్రిప్తి డిమ్రీని కథానాయికగా ఎంపిక చేయగా..చివరి నిమిషంలో ఆమెను తప్పించి శ్రీలీలను ఖరారు చేశారు. మార్చిలో ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుంది. 'ఆషికీ-3'లో అవకాశం రావడం పట్ల శ్రీలీల ఆనందం వ్యక్తం చేసింది. బాలీవుడ్‌లో తన కెరీర్‌కు బ్రేక్‌నిచ్చే చిత్రమవుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

## ఎవరూ తప్పుగా అనుకోవద్దు



జబర్దస్త్ షో ద్వారా అనసూయ బాగా పాపులరైన విషయం తెలిసిందే. ఆ షోలో తన యాంకరింగ్ తో పాటూ అందాలతో కూడా ఆకట్టుకుంది అనసూయ. ఓ వైపు యాంకర్ గా చేస్తూనే సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన అనసూయ రామ్ చరణ్ నటించిన రంగస్థలంలో రంగమ్మత్తగా నటించి మంచి గుర్తింపు అందుకుంది. ఆ సినిమా తర్వాత అనసూయ యాంకరింగ్ మానేసి పూర్తిగా సినిమాల వైపు మళ్లింది. రీసెంట్ గా వచ్చి సెన్సేషనల్ హిట్ గా నిలిచిన పుష్ప2లో కూడా అనసూయ నటించిన విషయం తెలిసిందే. సినిమాల్లో నటిస్తూనే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా తన ఫోటోలను, అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఉంటుంది అనసూయ. అప్పుడప్పుడు ఈమె వేసే ట్వీట్స్, అమ్మడు చేసే కామెంట్స్ వల్ల అనవసరమైన వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటుంది అనసూయ. తాజాగా అనసూయ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేసింది. నేను నాకు ఎదురైన అనుభవాన్ని, నేను చూసిన సంఘటనలను మాత్రమే షేర్ చేసుకున్నాను తప్పించి ఎవరినీ బ్లేమ్ చేయలేదని, కేవలం అందరికీ అవగాహన రావాలనే అలా మాట్లాడానని, నేను అనని వాటిని అన్నట్టు ఎవరూ ప్రొజెక్ట్ చేయొద్దని అనసూయ పోస్ట్ చేసింది. అంతేకాదు, ఎవరేమనుకున్నా అవేమీ తన క్యారెక్టర్ ను డిసైడ్ చేయలేవని, ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని, తనను అర్థం చేసుకునే వారికి మాత్రమే తన ప్రేమను అందిస్తానని అనసూయ ట్వీట్ లో పేర్కొంది. దీంతో అనసూయ ఈ ట్వీట్ ఎవరిని ఉద్దేశించి వేసిందనేది ఆసక్తికరంగా మారింది. అయితే రీసెంట్ గా అనసూయ ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.